

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 26 మే 2024 8 పేజీలు

# ఆదికి అమాత్య పీఠం?

## - త్వరలో మంత్రి వర్గ విస్తరణ
## - ప్రముఖంగా వినిపిస్తున్న "ఆది శ్రీనివాస్" పేరు
## - సూపర్ సిక్స్‌లో "ఆది" ఫిక్సేనా?

2 లో



సూర్య, వేములవాడ

తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ త్వరలో జరగనుంది.ఈ నేపథ్యంలో వేములవాడ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.ఆది కి మంత్రి పదవి దక్కే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ నాయకులుగా ఉన్నారు.కరడు గట్టిన కాంగ్రెస్ వాదిగా ఆది శ్రీనివాస్ కి పేరుంది.పైగా ఆది శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హితుడూ,సన్నిహితుడు కూడా..! తెలంగాణలో 119 మంది శాసనసభ్యులు ఉన్నారు.ఈ లెక్కన ముఖ్యమంత్రితో కలిపి మొత్తం 17 మంది మంత్రులు ఉండాలి.ప్రస్తుతం 11 మంది మంత్రులే ఉన్నారు.మంత్రి వర్గ విస్తరణలో మరో ఆరుగురికి చోటు దక్కనుంది.

## రైతు వేదికలకు
# అందని నిధులు..!

## - కొరవడిన నిర్వహణ
## - ఆర్థిక ఇబ్బందుల్లో ఏఈవోలు

2 లో...

సూర్య, కొడిమ్యాల

రైతు వేదికలలో ఏఈవోలు అందుబాటులో ఉండి రైతులకు సాగులో సలహాలు సూచనలు అందించాలనీ ఉద్దేశం తో ప్రభుత్వం వీటిని నిర్మించింది. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని 24, గ్రామ పంచాయతిలకు 04, తిర్మలాపూర్, కొడిమ్యాల, పూడూరు, నల్లగొండ, క్లస్టర్లలో ప్రభుత్వం ఒక్కోదానికి రూ.22 లక్షల చొప్పున మంజూరు చేసింది.




## అస్తవ్యస్తంగా
# రోడ్డు విస్తరణ పనులు

## - అధికారుల పర్యవేక్షణ కరువు

సూర్య, వీణవంక

వీణవంక - జమ్మికుంట మధ్య నిర్మిస్తున్న నాలుగు వరుసల రోడ్డు నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా సాగుతున్నాయని వాహనదారులు, ప్రజలు పేర్కొన్నారు. వీణవంక - జమ్మికుంటకు నాలుగు వరుసల రోడ్డు కోసం 2016లో నిధులు మంజూరు కాగా ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నాయని, జమ్మికుంట నుంచి వల్భాపూర్ గ్రామం వరకు రోడ్డు వేసి మిగతా పనులు వదిలి పెట్టారని అన్నారు.

2 లో



# లక్ష్యం సాధించే వరకు విశ్రమించొద్దు

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

- ఎంత కష్టమైనా ముందుకు సాగాలి
- విద్యార్థులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి
- పదిలో ప్రైవేటుకు దీటుగా మంచి ఫలితాలు వచ్చాయ్
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2 లో




## మహిళలకు ఉపాధి కల్పించడం కోసమే
# ఏక రూప దుస్తుల కుట్టు కేంద్రాలు

## - జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా

సూర్య, జగిత్యాల

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్ పిల్లలకు అందించే యూనిఫాంలను ఏక రూప దుస్తుల కుట్టు కేంద్రాల ద్వారా ఎస్.జి. హెచ్. మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించడం జరిగిందని (మిగతా 2లో)



# నేడు లక్ష ఇంటర్నేషనల్ స్కూల్ నూతన ఐదవ బ్రాంచి ప్రారంభం

- ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ అందించడమే లక్ష్యం
- లక్ష విద్యాసంస్థల అధినేత ముస్తాక్ అలీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నేడు నగరంలోని రిజ్వీచమాన్ లో లక్షి ఇంటర్నేషనల్ స్కూల్ నూతన ఐదవ బ్రాంచి ని ప్రముఖ సీనియర్ స్పేస్ సైటింప్ట్ ఇస్రో డాక్టర్.టీ.పీ.శశికుమార్ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు లక్ష్ విద్యాసంస్థల అధినేత ముస్తాక్ కాలీ తెలిపారు. శనివారం నగరంలోని మైత్రీ హోటల్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్.టీ.షీ శశికుమార్ రెండు దశాబ్దాల పాటు అంతరిక్ష శాఖలో శాస్త్రవేత్తగా పనిచేశారన్నారు. శశికుమార్ ఎల్లప్పుడూ విద్యార్థులకు భిన్నమైన జీవితాన్ని అభ్యాస అనుభావాన్ని అందించారన్నారు. శశికుమార్



ప్రభావంతో చాలా మంది విద్యార్థులు సివిల్ సీర్వీస్ లో చేరారని తెలిపారు. ఉపాధ్యాయులే రేపటి పౌరులను తయారు చేస్తారనే నమ్మకంతో ఆయన ఉపాధ్యాయ శిక్షణా సమావేశాలను నిర్వమించారని తెలిపారు. ప్రభావంతమైన బోధన విద్యావద్దతలను బోధిస్తారని తెలిపారు. అలాంటి వారి తో తమ పాఠశాల ప్రారంభించడం సంతోషంగా స్ఫూర్తిగా ఉందన్నారు. లక్ష విద్యాసంస్థల అధ్వర్యంలో ఐదవ బ్రాంచ్ అన్నారు:

-హైదరాబాద్లో రెండు బ్రాంచిలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్లో 3 పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్కూల్స్ ఇంటర్నేషనల్ స్టాండర్డ్ను పాటిస్తూ నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు తెలపారు. విద్యతో పాటు ఇతర రంగాల్లోనూ విద్యార్థులకు పూర్తిస్థాయి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. బోధనతో పాటు ప్రయోగాత్మక విద్యను అందిస్తున్నామన్నారు. ఎంతో ఉపయుక్తమైన గ్రంథాలయం, ప్రయోగ శాలలు 'పాఠశాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ అంతర్జాతీయ పాఠశాల ద్వారా పిల్లలను నాణ్యమైన . విద్య అందించడంతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే దిశగా సంపూర్ణ దృక్పథంతో విద్యా ప్రమాణాలను అందిస్తున్నట్లు తెలిపారు.

## హడక్ కమిటీని అభినందించిన రాష్ట్ర అధ్యక్షులు నగునూరి శేఖర్

**సూర్య చిగురుమామిడి**



చిగురు మామిడి మండలం నుండి టి యు డబ్ల్యూ జే ( ఐ జె యు) హుస్నాబా ద్ యూనియన్ ఆధ్వర్యంలో చిగురు మామిడి ప్రెస్ క్లబ్ నుండి ఏకగ్రీవంగా ఎన్నికైన కన్వీనర్ పత్తెం రమేష్, కో కన్వీనర్ గాదే రఘునాథరెడ్డి, సభ్యులు బొల్లుమల్ల రాజమౌళి, శేషం నరసిం హచారి, జేరుపోతుల సదానందములను టి యు డబ్ల్యూ జె ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.జూన్ 18,19జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునీచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషిచేయాలనీ సూచించారు. నివేషణ స్థలాలు,అక్రిడేషన్, హెల్త్ కార్డులు తదితర సమస్యలపై సీఎంకు మెమోరండం అందిస్తామని చెప్పారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు నగునూరి శేఖర్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హుస్నా బాద్ డివిజన్ ప్రెస్ క్లబ్ అనుబంధ సంఘం సీనియర్ పాత్రికేయుడు జేరుపోతుల వెంకటస్వామి( ఆంధ్రజ్యోతి) హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ సహాయక కార్యదర్శి మార్త ప్రకాష్ ( నమస్తే తెలంగాణ) హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఎం.డి రఫీక్ పాషా( చురకలు) ఆధ్వర్యంలో నూతన పాత్రికేయ చిగురుమామిడి మండల ప్రెస్ క్లబ్ కన్వీనర్ పత్యం రమేష్ (మన తెలంగాణ ) కోకన్వనర్ గాదే రఘునాథరెడ్డి (ఆంధ్రప్రభ) సభ్యులు బొల్లుమల్ల రాజమౌళి ( ప్రజాపక్షం ) శేషం నరసింహ చారి( మనం) జేరుపోతుల సదానం దం(సూర్య) కార్యవర్గ సభ్యులు పత్యం శ్రీనివాస్ (మన తెలంగాణ ) మోడీకే కనకయ్య (తెలంగాణ ) ఎనగందుల అశోక్ (విజన్ ఆంధ్ర ) భోజన పల్లె సాయిచరణ్ (గ్రామ దండోరా) బుల్లి రంజిత్ ( విశాల భారతి) బండారి అజ య్ (వాయిస్ న్యూస్ ) గడ్డం అనిల్ కుమార్( క్రైమ్ న్యూస్) లు పాల్గొన్నారు

## నకిలీ విత్తనాల పట్ల అవగాహన

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం బొంతుపల్లి గ్రామంలో ఏఈవో చందా రాకేష్ నకిలీ విత్తనాల పట్ల రైతుల కు అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సోదరులు విత్తనాలు కొనే ముందు సంబంధించిన బిల్ రసీదు తప్పకుండా తీసుకోవాలని, మీ గ్రామంలో కానీ మండలంలో కానీ జిల్లాలో కానీ అధికృత లైసెన్స్ కలిగిన విత్తన డీలర్ దగ్గరనే విత్తనాలు తీసుకోవాలని, అలాగే పంట కోసే వరకు ఈ బిల్ రసీదు రైతు దగ్గర భద్రపరుచుకోవాలని పేర్కొన్నారు. తీసుకున్న బిల్లు రసీదు మీద విత్తన కంపెనీ పేరు, విత్తన రకం, బ్యాచ్ నెంబర్, లాట్ నెంబర్ రేటు ఉండాలని, విత్తన ప్యాకెట్ మీద తయారైన తేదీ కాలం, ముగిసిన తేదీ చూసుకోవాలని తెలిపారు. అలాగే గ్రామాలలో ఎక్కువ ధరలకు అమ్మే వారి వివరాలు వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని, అలాగే పక్క జిల్లా నుండి గాని పక్క రాష్ట్రాల నుండి తీసుకువచ్చి ఎవరైనా నకిలీ విత్తనాలు, లూజ్ విత్తనాలు అమ్మినచో వ్యవసాయ అధికారులకు ఫోన్ చేసి తెలపాలని అన్నారు. అలాగే లూజ్ ఉన్న సంచులలో విత్తనాలను కొనుగోలు చేయరాదని కోరారు. ఈ కార్యక్రమంలో చదువు జైపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సలీం, రైతులు పాల్గొన్నారు.

## ఓబీసీల ఐక్యత గెలిచింది

**సూర్య చిగురు మామిడి**



ఓబీసీ రిజర్వేషన్ లో కోత పెడుతూ మైనార్టీలకు రిజర్వేషన్ కేటాయించడం మూలంగా ఓబీసీలకు అన్యాయం జరుగుతుందని పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఓబీసీలు ఐక్యతతో పోరాడి కోర్టులో కేసు గెలవడంతో గతంలో ఇచ్చిన ధ్రువీకరణ పత్రాలను రద్దు పరచాలని కోల్కతా హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగిందనీ ఓబిసి మోర్చా చిగురుమామిడి మండల అధ్యక్షులు సతీష్ అన్నారు. శనివారం సుందరగిరి గ్రామంలో మండల ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచర్ల రాజు మాట్లాడుతూ కలకత్తా హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని, దేశవ్యాప్తంగా ఇదేవిధంగా తీర్పును అనుసరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు కంది శంకర్,ఓబీసీ మొర్చ జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య,బీజేపీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్,బీజేపీ నాయకులు జంగా శ్రీనివాస్ రెడ్డి,ఓబీసీ మండల కార్యదర్శి నడిగొట్టు కిరణ్,తూలైల వెంకన్న,కొయెడ శేఖర్,కట్ల సంపత్,కసావేని రమేష్,మెరుగు చంద్రయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థికి విద్యా పురస్కార్ ప్రధానం

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ పాఠశాల లో 2023-2024 విద్య సంవత్సరం లో పదో తరగతిలో 10 జిపిఎ సాధించిన దాసరి శ్రీవైష్ణవ్య ను జిల్లా కలెక్టర్ పామెల సత్పతి గోల్డ్ మెడల్ తో సత్కరించి విద్యా పురస్కారం ప్రధానం చేశారు. శనివారం కరీంనగర్ పట్టణంలోని వి కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ లో పదవ తరగతిలో 10 జిపిఏ సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వెంకట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గోల్డ్ మెడల్, ప్రతిభా పురస్కారాలు, 3 వేల రూపాయల నగదు అందజేశారు. ఈ సందర్భంగా చిగురుమామిడి మండలం నుండి 10 జిపిఎ సాధించిన ఏకైక విద్యార్థిని దాసరి సిరి వైష్ణవ్య ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పెద్దపల్లి అడిషనల్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ 3000 రూపాయల నగదు తో పాటు ప్రశంసా పత్రం అందజేసి ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో వెంకట్ ఫౌండేషన్ చైర్మన్ గంప వెంకట్, సివిల్ ర్యాంకర్లు నందాల సాయికిరణ్, కొలనుపాక సహన, మాడల్ స్కూల్ ఉపాధ్యాయుడు వొడ్నాల సుమన్ కుమార్, విద్యార్థిని తల్లిదండ్రులు దాసరి రమాదేవి ప్రవీణ్ కుమార్ నేత పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నదానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోహన్ సింగ్ పుట్టిన రోజు సందర్భంగా మురళీ మనోహరా చారి సహకారంతో సుమారు 150 మందికి అన్న ప్రసాద వితరణ, పేద మహిళలకు చీరల పంపిణీ, మానసిక వికలాంగులకు నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్, రూప, హనురోఫ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాలలో ప్రవేశంకు ఆహ్వానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రభుత్వ బధిరుల ఆశ్రమ పాఠశాల, కరీంనగర్ యందు 2024-2025 విద్యా సంవత్సరమునకు బాల బాలికలకు 1 వ తరగతి నుండి 6 వ తరగతి వరకు ఇంగ్లీష్,తెలుగు మీడియంలో 1 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు తెలుగు మీడియంలో ప్రవేశము కొరకు ఆహ్వానిస్తున్నారు. వయస్సు 06 నుండి 14 సంవత్సరాలు కలిగిన బాలబాలికలు అర్హులు.తెలంగాణాలోని చెవిటి (బధిర) బాల బాలికలకు ప్రవేశము కల్పించ బడును. ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాదు, నిజామాబాదు, వరంగల్ జిల్లాలలోని చెవిటి (బధిర) బాల బాలికలకు ప్రవేశములో ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ పాఠశాల యందు ఉచిత విద్య, పాఠ్య పుస్తకములు, నోటు పుస్తకములు, స్కూలు యునిఫారం, భోజన, వసతి గృహ సౌకర్యం కల్పించబడును. పాఠశాల యందు అడ్మిషన్ పొందగోరేవారు.సదరం సర్టిఫికెట్, ఆధార్ కార్డు , టీసి, (02) పాస్పోర్ట్ సైజు ఫొటోస్తోప్రిన్సిపాల్, ప్రభుత్వ బదిరుల ఆశ్రమ పాఠశాల, మల్కపుర్ రొడ్డు, శాతావాహన యునివర్సిటీ ఎదురుగ, విజయపురికాలిని, కరీంనగర్ యందు లేదా ఈ క్రింది టెలిఫోను నెంబర్లు నందు 9000013639, 9000221301,9666868755, 9491476 253 ను సంప్రదించి దరఖాస్తు ఫారములు పొంది సమర్పించవలయును.

## రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఏవో సునీల్ కుమార్

**సూర్య, హుజురాబాద్ రూరల్**

రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమ త్తంగా ఉండాలని, ఎలాంటి అనుమానం కలిగిన వ్యవసాయ అధికా రులను సంప్రదించాలని హుజురా బాద్ మండల వ్యవసాయ అధికారి చందుపట్ల సునీల్ కుమార్ అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాలను కొనుగోలు చేసే ముందు ఖచ్చితంగా బిల్లులు తీసుకోని పంట కాలం పూర్తి అయ్యే వరకు అట్టి బిల్లులను భద్రపరచుకోవాలని అన్నారు. విత్తన బస్తాలపై ఉన్న కనీస ధర కన్నా ఎక్కువ పెట్టి కొనరాదని, ఎక్కడైనా తక్కువ ధరకు వస్తున్నాయని తీసుకుంటే పంట దిగుబడి సమయంలో నకిలివని తేలితే చాలా నష్టపోతారని అన్నారు. గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విత్తనాలను అమ్మువారినీ వ్యవసాయ శాఖ కార్యాలయంలో తెలియపరుస్తే వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పొద్దుటూరి సతీష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి జయెందర్, కారోబార్ రామస్వామి, ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ పుష్పలత, రైతులు పాల్గొన్నారు.

## పాపయ్యపల్లిలో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**సూర్య, జమ్మికుంట రూరల్**



జమ్మికుంట మండలంలోని పాపయ్యపల్లి గ్రామంలో హనుమాన్ శోభాయాత్ర హనుమాన్ మాలధారణ స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ పెద్ద జయంతి సందర్భంగా మండలం, అర్థమండలం హనుమాన్ మాల ధరించి నియామ, నిష్ఠలతో స్వాములు స్వామివారికి పూజిస్తారు. హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామంలో హనుమాన్ ఉత్సవ విగ్రహాన్ని రథలో ఆసీనులై గ్రామంలోని పురవీధుల గుండా ఊరేగింపు శోభాయాత్ర నిర్వహించారు. శ్రీరామ జయరామ జయజయ రామ అంటూ రామనామ స్మరణ చేసుకుంటూ డీజే పాటలు, మేళా తాళాల మధ్య స్వాములు నృత్యాలు చేస్తూ భక్తులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు గుండెకారి మధు, శంకర్, శ్రీనివాస్, హరీష్, శివ, వీరేశం, సురేష్, నరేష్ తో పాటు హనుమాన్ మాలధారణ స్వాములు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శ

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ మున్సిపల్ పరిధి లోని శాత్రాజుపల్లి లో ఇటీవల ప్రమాదవశాత్తు పిడుగు పడి మృతి చెందిన కంబాల శ్రీనివాస్ కుటుంబ సభ్యులను,అనారోగ్యంతో మృతి చెందిన బాలానగర్ కు చెందిన తుమ్మ అన్నమ్మ కుటుంబ సభ్యులను శనివారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బాధిత పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# రైతులకు నాణ్యతలేని విత్తనాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు

**సూర్య- కోరుట్ల**

రైతులకు నాణ్యతలేని విత్తనాలను విక్రయించినట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి నాగమణి హెచ్చరించారు. శనివారం పట్టణంతోపాటు మండలంలోని విత్తన డీలర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా నాణ్యత పరమైన విత్తనాలను రైతులకు అమ్మాలని ఆదేశించారు. అలాగే మండలం లోని నాగులపేట, యూసఫ్ నగర్, పైడి మడుగు మరియు మోహనరావు పేట గ్రామాలలో నకిలీ విత్తనాలు నిర్మూలన పైన రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయం లో తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులు



తెలిపారు, విత్తనాలు కేవలం లైసెన్స్ పొందిన విత్తన డీలర్ ల వద్ద కొనుగోలు చేయాలని కోరారు, యెట్టి పరిస్థితి లో లూజు విత్తనాలు కొనకూడదు అని సూచించారు, రాత్రి పూట అక్రమంగా విధుల వెంబడి అమ్మే విత్తనాలు కొనవద్దు అని కోరారు. విత్తనాలు కొనే డీలర్ వద్ద తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని తెలిపారు, రసీదు పైన తేది, విత్తనాల రకం, బరువు తప్పనిసరి చూసుకోవాలని తెలిపారు, బీటీ 3 రకం పత్తి విత్తనాలు వాడవద్దని కోరారు. ఎవరైనా అక్రమంగా విత్తన అమ్మకాలు జరిపినట్టు ఉంటే తెలపాలని కోరారు. డీలర్ లు తప్పని సరిగా నాణ్యత పరమైన విత్తనాలు రైతులకు అమ్మలని ఆదేశించారు, రైతులకు తప్పనిసరిగా పూర్తి వివరాలతో కూడిన రసిదులని రైతులకు ఇవ్వాలని తెలిపారు, లూజు విత్తనాలు, నాణ్యత లేని విత్తనాలు అమ్మినేటైతే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా తెలిపారు. నాగుల పేట గ్రామంలో వ్యవసాయ అధికారి నాగమణి , ఏ ఈ ఓ నరేష్, యూసఫ్ నగర్ గ్రామంలో , ఏ ఈ ఓ మమత, మోహనరావు పేట గ్రామంలో ఏ ఈ ఓ సంధ్య మరియు పైడి మడుగు గ్రామం లో ఏ ఈ ఓ రాఘవేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాలలో సంబంధిత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## డిఎం అండ్ హెచ్ ఓను వెంటనే సస్పెండ్ చేయాలి

**- ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్**

**సూర్య జగిత్యాల**



అగ్రకుల దుర అహంకారంతో జగిత్యాల జిల్లాలో 104 అంబులెన్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న కొప్పుల రాజ్ కుమార్ మరణానికి కారణమైన జగిత్యాల డిఎం అండ్ హెచ్ఓ పుప్పాల శ్రీధర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 104 అంబులెన్స్ డ్రైవర్ కొప్పుల రాజ్ కుమార్ డిఎమ్ %డ% హెచ్ ఓ వేధింపులు భరించలేక శుక్రవారం విధులు నిర్వహిస్తు గుండె పోటు తో మరణించగా శనివారం మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని 104 సిబ్బంది తో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలుగా రాజ్ కుమార్ ను పుప్పాల శ్రీధర్ వేధిస్తూ చేయకూడని పనులు చేయిస్తూ డ్రైవర్ వృత్తి కాకుండా బాత్రూంలు టాయిలెట్లు క్లీన్ చేయిస్తూ అతడిని తీవ్ర ఒత్తిడికి గురి చేశాడని కుటుంబ సభ్యులు తెలిపారన్నారు.ఈ పనులు చేయకుంటే మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని బెదిరింపులకు పాల్పడ్డాడని రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల ముందు వాళ్ళ బాధను తెలిపారన్నారు. కుల వివక్ష చూపించి దళిత ఉద్యోగి చావుకు కారణమైన జగిత్యాల డిఎంహెచ్ ఓ పుప్పాల శ్రీధర్ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేసి సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని అధికారులను కోరారు. లేని ఎడల రాష్ట్రవ్యాప్త ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కాయితి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి మెట్టు దాస్ ,ప్రధాన కార్యదర్శి ఎనుగంటి రాజేష్, 104 అంబులెన్స్ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షుడు యాష్వాల ప్రకాష్, జిల్లా అధ్యక్షుడు నక్క శేఖర్, భాస్కర్, సరిత సైపోద్దిన్, హేమలత, శ్రీలత, లీల, పాల్గొన్నారు

## పైడిమడుగులో దొంగతనం

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో తాళం వేసి ఉంచిన ఇంట్లో శుక్రవారం రాత్రి దొంగతనం జరిగినట్లు ఎస్సై కిరణ్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కల్లెడ దేవయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి అదే గ్రామంలో ఉంటున్న తన బంధువుల ఇంట్లో ఓ శుభకార్యానికి వెళ్లారు. ఆరోజు రాత్రి దేవయ్య కుటుంబ సభ్య లు అక్కడే గడప గా మరుసటి రోజు ఇంటికి వచ్చేసరికి తాళాలు పగులు పెట్టి ఉండడం తో దొంగతనం జరిగిన విషయాన్ని గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దేవయ్య ఇంట్లో ఉన్న సుమారు 5 తులాల బంగారంతో పాటు నగదు 5000 చోరీకి గురైనట్లు వారు గుర్తించారు . కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకుకేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు .



## అయ్యప్ప దేవాలయ అభివృద్ధి నిర్మాణ పనులకు విరాళం

**సూర్య -కోరుట్ల**

పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలోసుమారు 50 లక్షల వ్యయంతో నిర్మించబోయే నూతన అభివృద్ధి పనులు ,ఆలయ రక్షణకై ప్రహారీ గోడ, సిబ్బందికి, స్వాములకు వసతి గృహాల నిర్మాణాలకుగాను విరాళాల సేకరణలో భాగంగా శనివారం కోరుట్ల పద్మశాలి కులోన్నతి సంఘం మాజీ ఉపాధ్యక్షులు, రాఘవేంద్ర రైస్ మిల్, ఆయిల్ మిల్ అధినేత మచ్చ రమేష్ అన్నపూర్ణ రూ. 51,000/-లు సమర్పించారు. ఆలయ అభివృద్ధి పనులకు ఈ రోజు వరకు రూ. 7,67,928/- లు విరాళాల రూపంలో సమకూరినట్లు ఆలయ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తెలిపారు.అభివృద్ధి పనులకు తమవంతు సహాయ సహకారాలు అందించాలని పట్టణ ,పరిసర గ్రామాల ప్రజలను భక్తులను ఆయన కోరారు.

## ఇంటర్ మిగులు సీట్లకు ధరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ పరిధిలోని నాన్ సీవోఈ విద్యాలయాల్లో 2024-25విద్యా సంవత్సరానికి జూనియర్ ఇంటర్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జగిత్యాల టి జి ఎస్ డబ్ల్యూ గురుకుల విద్యాలయాల సమన్వయాధికారి పి. వెంకటేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు ఈ నెల 24 నుంచి 31 వరకు గురుకుల సొసైటీ వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ, హెచ్ఎసీ, ఒకేషనల్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. దరఖాస్తు రుసుము కింద ఆన్లైన్లో రూ.100 చెల్లించాలని కోరారు. జిల్లాలోమేడిపల్లిలో ఎంపిసి, బైపీసీ, కొరుట్ల, గొల్లపల్లిలలో ఎంఈసి, సిఈసి బాలురకు, జగిత్యాలలో బాలికలకు బైపీసీ, మెట్పల్లిలో బాలికలకు సిఈసి, ఒకేషనల్ కోర్సుల్లో సీట్లు ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యనందించుటే గాక టాపర్స్ కు నీట్, ఎమ్ సెట్ లలో కోచింగు ఇవ్వబడునని, కెరీర్ గైడెన్సు, మనోవికాసమునకు కౌన్సిలింగు, ప్రతి నెల జిల్లా వైద్యులచే ఆరోగ్యపరీక్ష, క్రీడల్లో శిక్షణ ఇస్తామన్నారు. విద్యార్థులకు ఉచిత భోజనవసతి,పాఠ్యపుస్తకములు, నోట్ బుక్కులు, యూనిఫారమ్, స్పోర్ట్స్ యూనిఫారమ్, ఉచితంగా ఇవ్వబడునని తెలిపారు.



## రైతులకు అవగాహన సదస్సు

**సూర్య ఇబ్రహీంపట్నం**

రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని ఏవో దీపిక అన్నారు. శనివారం ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మకపేట ఎర్రపూర్ ఎగండి, పకీర్ కొండాపూర్ యమాపూర్ గ్రామాలలో రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎంపిక విషయం లో అవగాహన సదస్సు నిర్వహించారు. అనుమతి పొందిన ఫెర్టిలైజర్ షాపులలోనే విత్తనాలను కొనుగోలు చేయాలని, గడవు ముగిసిన విత్తనాలను అమ్మే షాపులపై పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవోలు నరేష్, రవళి అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## మున్సిపల్ కాంట్రాక్టర్ పై కౌన్సిలర్ కలెక్టర్ కు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని 35వ వార్డు కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ వార్డ్ పరిధిలో డ్రైనేజి నిర్మాణానికి అగ్రిమెంట్ పొంది 11 నెలలైనా పనులు ప్రారంభించని మున్సిపల్ కాంట్రాక్టర్ పై కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా కు శనివారం ఫిర్యాదు చేశారు. తహసీల్ చౌరస్తా నుండి టవర్ వెళ్ళే రోడ్డులో గత 45 సంవత్సరాల క్రితం నిర్మించిన డ్రైన్ పూర్తిగా చెడిపోవడంతో 2023 జూన్ 9న టెండర్ పూర్తయ్యిందన్నారు. సంబందిత కాంట్రాక్టర్ 2024 మార్చ్ 1 న మార్కింగ్ ఇచ్చిన ఇప్పటి వరకు పని చేయక పోవడం వల్ల ప్రజలు, అక్కడ ఉన్న దుకాణా దారులు చాలా ఇబ్బందికి గురవుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వర్క్ అగ్రిమెంట్ చేసుకొని దాదాపు 11 నెలలు అవుతుంది. వర్క్ కు మార్కింగ్ ఇచ్చి, కూడ 3 నెలలు గడుస్తున్న పని చేయటం లేదు కావున వెంటనే ఆ పనిని రద్దు పరిచి సంబందిత కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్ట్ లో పెట్టి తిరిగి టెండర్ పిలిచి వెంటనే పని అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు .

## విత్తన కొనుగోలు పై అవగాహన సదస్సు

**సూర్యమేడిపల్లి**

మండలంలోని కాచారాం, మేడిపల్లి, మాన్నెగూడెం, పోరుమల్ల గ్రామాలలో శని వారం రోజు మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలులో తీసుకోవలసిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా రైతులకు సూచనలు చేశారు.లైసెన్సు ఉన్న దుకాణాల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి రసీదు తీసుకోవాలని సూచించారు.విత్తన పాకెట్ లను,రసీదు ను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరచుకోవాలి. వరి కొయ్యలు కాల్చవద్దు అని అవగాహన కలిపించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వంశి,సురేందర్ నాయక్,నరేందర్,రోచన్ లు రైతులు పాల్గొన్నారు.

## వినోద్ మృతి పట్ల సంతాపం తెలిపిన జువ్వాడి

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు ఉయ్యాలవినోద్ గురువారం రాత్రి మరణించగా శనివారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణరావు మృతుని ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు . కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండలకాంగ్రెస్ అధ్యక్షులు కొంతంరాజాం, బలిజ రాజరెడ్డి, పసుల కృష్ణప్రసాద్, మొగిలి, దామకొండయ్య తదితరులు ఉన్నారు.

# వైభవంగా పోచమ్మ బోనాలు

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలో గత సంవత్సరం నూతనంగా నిర్మించిన మహంకాళి బీరప్ప ఆలయం వార్షిక పట్నాల మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శ్రీ మహంకాళి బీరప్ప కురుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ బోనాల ఉత్స వాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు, ఆడపడుచులు నెత్తిన బోనమెత్తి వేపరిల్లలు చేతబట్టి బీర్ల కళాకారుల డప్పుచప్పుళ్లు,డోలు వాయిద్యాల నడుమ శివసత్తుల పూనకాలు,యువకులు,పిల్లల కేరింతలు నడుమ ఊరేగింపుగా గ్రామ పోచమ్మ ఆలయానికి ఊరేగింపుగా బయలుదేరారు. బోనాల సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. పోచమ్మ అమ్మవారికి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించి దీప,దూప నైవేద్యాలు సమర్పించారు.కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మవారికి మొక్కలు చెల్లించుకున్నారు. అసలు అమ్మవారికి బోనాలు ఎందుకు చెల్లిస్తారు. బోనం అంటే భోజనం. ఆహారం అని అర్థం. విస్తారంగా వర్షాలు కురిపించి పంటలు పండేలా కరుణించి, ఇంటిల్లిపాదీ కడుపు నిండేలా చూడాలని గ్రామదేవతలకు కృతజ్ఞతగా భోజనం పెట్టడమే బోనం. అన్నం ప్రసాదిస్తున్న అమ్మకు నైవేద్యం పేరుతో భక్తులు చేసే వేడుకే బోనాల ఉత్సవం. పల్లెల్లో బోనాలు తీయడం ఆనవాయితీగా వస్తోందన్నది చరిత్రకారుల అభిప్రాయం. పూర్వం వర్షాకాలంలో వానలు బాగా కురిసేవి.పారిశుధ్యం లోపించి కలరా, ప్లేగు, తట్టు, మశూచి, ఇతర రోగాలు వ్యాపించేవి. ఇలాంటి భయంకర వ్యాధులతో ప్రజలు అల్లాడేవారు. శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని కాపాడుమని కొలిచేవారు. తమ పిల్లా పాపలను, గొడ్డూగోదను, పంటలతో పాటు ఊరు మొత్తాన్ని కాపలాకాయాలని మొక్కులు చెల్లించేవారు. పసుపు అన్నంతో బోనం చేసి సమర్పించేవారు. మహిళలు కొత్తబట్టలు ధరించి బోనాన్ని తలపై పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా బయలుదేరి అమ్మవారికి నైవేద్యం పెట్టేవారు. దుష్టశక్తులను పారదోలాలని పూర్వం దున్నపోతులను బలిచ్చేవారు.ఇప్పుడు మేకలు, గొర్రెలు,కోళ్లను బలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మహంకాళి బీరప్ప కురుమ సంక్షేమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న బీరప్ప పట్నాల మహోత్సవాలు

**– ఒళ్లంతా బండారుతో పులి వేషధారణతో బీరన్నల విన్యాసాలు**

**సూర్య జూలపల్లి**



బీరప్ప పట్నాల మహోత్సవం సందర్భంగా రెండవ రోజు ఉత్సవాల్లో భాగంగా గత రాత్రి దాచిన లింగాలను వెతికి తీసుకురావడానికి శనివారం సాయంత్రం బీర్ల కళాకారులు ఒళ్లంతా పసుపు పూసుకుని ఒళ్లంతా కటారు గావులతో అచ్చం పులులవలె వేషధారణ ధరించి డోలుచప్పులతో నృత్యాలు చేస్తూ, గ్రామ ప్రధాన కూడళ్లలో విన్యాసాలు చేస్తూ, కత్తులతో ఒళ్లంతా గావులు పెట్టుకుంటూ చూస్తే భయానకంగా ఊరేగింపుగా వెళ్తూ కటార్లు వేసుకుంటూ వెళ్లారు. ఈ కటార్లు వేయడానికి కారణం బీరప్పకథలో కనిపిస్తుంది. బీరప్ప కామరతి జాడ కోసం వెళ్ళినప్పుడు దారిలో గంగ తల్లి ఉప్పొంగుతుంది.అప్పుడు బీరప్పకటారు పైకి ఎగురవేసి ముంచేవు గంగా నీ ముక్కుచెవులు కోస్తా అంటూ కటారుతో పొట్ట మీద కాట్లు వేసుకొని తన రక్తాన్ని దోసిలి పట్టి గంగ మీద భలో భలో అని చల్లితే గంగ శాంతిస్తుంది. కళాకారులు బీరప్ప చరిత్రకు అనుగుణంగా నడుచుకుంటూ తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ గ్రామ ప్రజలను ఆకట్టుకుంటున్నారు.కళాకారులు నడుముకు నాగబంధం, గజ్జల లాగు, గంటలు కట్టుకొని ,బండారి ఒళ్లంతా పూసుకొని కటార్లు పైకెత్తి పొట్ట మీద చేతుల మీద అలుగులు వేసుకుంటూ ఊరేగింపుగా వెళ్లి బావిలో దాచిన లింగాలను వెతికి పట్టుకొని తిరిగి బీరన్న ఆలయానికి వెళ్లి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం ఆచార అధ్యక్షులు చిగుళ్ల భీరయ్య, అమరగొండ ఐలయ్య,మేకల మహేష్, కుల సంఘం అధ్యక్షులు ఎలుకపెల్లి లచ్చయ్య, ఉపాధ్యక్షులు బొప్పనపల్లి రవి,బండారి రమేష్,బొప్పనపల్లి,మల్లేశం,గుంటి ఆశోక్,గుంటి రాజమల్లు,ఎల్కపెల్లి ఓదెలు,ఇరుమల్ల పెద్దపురం,నిట్టు కనుక శేఖర్,పెద్ది ఐలయ్య,కోరె రాములు,బండారి శంకర్,గుంటి శంకర్,ఎల్కపెల్లి ఐలయ్య, బొప్పనపల్లి చంద్రయ్య,కోరే శ్రీనివాస్, ఎలుకపల్లి కొమురయ్య,చిగుళ్ల శ్రీనివాస్,గుంటి అనిల్, బోగొండ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు

**సూర్య ఓదెల**

మండలంలోని మడక గ్రామానికి చెందిన మ్యాడగోని మొగిలి గౌడ్ శనివారం రోజు తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడగా కాలు విరిగింది. అది గమనించిన తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. బాధితునికి తక్షణ ఆర్థిక సాయం అందించాలని ఆదుకోవాలని మండల ఉపాధ్యక్షుడు గట్టు మహేష్ గౌడ్ గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు మ్యాడగోని మల్లేష్ గౌడ్ అన్నారు.

## విత్తనాల కొనుగోలు పై రైతులకు అవగాహన

**సూర్య పెద్దపల్లి రూరల్**



మండలంలోని చందపల్లి, తుర్కల మద్దికుంట, రాఘవాపూర్, బొంపల్లి, ముత్తారం, దస్త గిరిపల్లి గ్రామాల్లో విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మండల వ్యవసాయ అధికారి అలివేణి రైతులకు అవగాహన కల్పించారు. రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా విత్తన ప్యాకెట్లపై ఉండవలసిన వివరాలు అన్నీ సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలని అన్నారు. అది కృత డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేయాలని, తప్పకుండా రసీదును తీసుకోవాలి ఆ సంచులను గాని విత్తన ప్యాకెట్లను గాని మరియు రసీదును జాగ్రత్తగా భద్రపరుచుకోవాలని సూచించారు. ఈ సమావేశాల్లో వ్యవసాయ విస్తీర్ణాధికారులు శిరీష, శ్వేత వినయ్ , స్పందన , కల్పన, రైతులు పాల్గొన్నారు.

## బయోచార్ తయారీ పై రైతులకు అవగాహన

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వశ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ బీసీఐ కేశవాపూర్ పంట ఉత్పత్తిదారుల సేవా సంస్థ ఆధ్వర్యంలో రీ జనరేటివ్ అగ్రికల్చర్లో భాగంగా శనివారం రైతుల పత్తి క్షేత్రాల వద్ద బయోచార్ తయారీ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎల్ఎం ప్రాజెక్టు మేనేజర్ టి. సతీష్ కుమార్, యూనిట్ మేనేజర్ సాయి ప్రకాష్ రెడ్డి, ప్లాంటేషన్ ఇంచార్జ్ విష్ణు, ఫీల్డ్ ఇన్చార్జ్ తూండ్ల అరుణలు బయో చార్ తయారీ, వినియోగం గురించి రైతులకు వివరించారు. చేనులోనే ఒక గుంత తీసి, అందులో పత్తి లేదా వృధాగా ఉన్న కట్టెల్ని వేసి, వాటినికాల్చి, 10 కిలోల వరకు బొగ్గును తయారు చేసుకోవాలి. 2 కిలోల బెల్లానికి ఒక లీటర్ నీరు కలిపిన ద్రవ మిశ్రమాన్ని బొగ్గులపై చల్లాలి. 2 కిలోల పుట్టమట్టి, 150 గ్రాముల ఇంగువ, అర కిలో కొబ్బరి పీచును కలుపుకొన్న తర్వాత దీన్ని బొగ్గుల మిశ్రమానికి కలుపుకోవాలి. బయో చార్ రెడీ. ఈ బయో చార్ మిశ్రమంపై ఒక గోనె సంచి కప్పి పలుచగా నీళ్లు చల్లుతూ ఉండాలి. ఈ బయోచార్ మాగే వరకు కనీసం 2 వారాల వరకు నిల్వ చేసుకొని, ఆ తర్వాత పంట మొక్కలకు 15 సెంటీ మీటర్ల దూరంలో వేసుకోవాలి. లేదా చేనులో కూడా చల్లుకోవచ్చు . బయోచార్ వల్ల భూసారం పెరిగి, అధిక పంట దిగుబడులను సాధించవచ్చని వారు రైతులకు తెలియజేశారు. అంతేకాకుండా కొమురయ్య అనే రైతు పొలంలో స్వయంగా బయోచారు తయారు చేసి చూపించారు. దీనివల్ల రసాయనిక ఎరువుల వాడకం తగ్గి, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్–ఎల్ఎం ప్రాజెక్టు మేనేజర్ టి. సతీష్ కుమార్, యూనిట్ మేనేజర్ సాయి ప్రకాష్ రెడ్డి, ప్లాంటేషన్ ఇంచార్జ్ విష్ణు, ఫీల్డ్ ఇన్చార్జ్ తూండ్ల అరుణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలి మృతి...

**సూర్య పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాఘవపూర్ గ్రామంలో ఉపాధి కూలి జొన్నగడ్డల మంగ (48) శనివారం ఉపాధి పని వద్ద ఒక్కసారిగా క్రింద పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు బంధువులు తెలిపిన వివరాల మేరకు రోజువారీగా ఉపాధి పని కోసం చెరువు వద్దకు వెళ్లగా ఆకస్మాత్తుగా కుప్పకూలి కింద పడినట్లు తెలిపారు. వెంటనే అంబులెన్స్ కు సమాచారం అందించగా అంబులెన్స్ వచ్చి ఆసుపత్రికి తరలించే లోపే మరణించినట్లు తెలిపారు. మృతురాలికి భర్త దేవేందర్, కుమారుడు మనోజ్, కూతురు ఉన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**సూర్య-పెద్దపల్లి టౌన్/పెద్దపల్లి రూరల్**



పట్టణంలోని జెండా చౌరస్తా వద్ద ఎరువుల దుకాణాన్ని శని వారం పెద్దపల్లి వ్యవసాయ అధికారిన అలివేణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా దుకాణంలోని ఎరువులు, క్రిమిసంహారక మందులు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఏ ఓ అలివేణి మాట్లాడుతూ ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. దుకాణం నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రికార్డులు మెయింటెన్ చేయాలని, రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయించాలని, రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనలు తీసుకునే విధంగా సలహాలు ఇవ్వాలని ఆదేశించినట్టు తెలిపారు. అలాగే రైతులు ఆదికృత డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయాలని, తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని సూచించారు. రైతు వేదికల వద్ద అందుబాటులో ఉండే వ్యవసాయ విస్తరణ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేసి, ఎరువులు, విత్తనాలు వాడుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే షాప్ లైసెన్స్ రద్దుచేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు...

## వెండి కిరీటం శంకుచక్రాలు బహుకరణ

**సూర్య జూలపల్లి**



మండల కేంద్రంలోని శ్రీ భక్త హను మాన్ దేవాలయం మూలవిరాట్ విగ్రహానికి మండల కేంద్రానికి చెం దిన దేవసాని శంకరయ్య కుమా రుడు త్రినేష్ శనివారం వెండితో చేయించిన కిరీటం,శంకుచక్రాలు, నామాలు బహుకరించారు.ఆలయంలోని మూలవిరాట్ విగ్రహానికి చందనో త్సవం నిర్వహించి ఆలయ పూజారి నిరంజన్ వేదమంత్రోచ్చారణలు పట ిస్తూ మూలవిరాట్ కు వెండి కిరీటం, శంకు చక్రాలు,నామాల ఆభరణాలను అలంకరించారు.తమ్మలసొన్నాయినాదాలతో, హనుమాన్ మాలదారుల నృత్యాలతో భజనలతో,జైశ్రీరామ,జై హనుమాన్ నామాలతో ఆలయ ప్రాంగణం మారుమోగిపోయింది.పల్లకిలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ ఉత్సవ విగ్రహాలతో పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించి గ్రామంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన స్వగృహంలో జూలపల్లి,అబ్బాపూర్ గ్రామాల హనుమాన్ మాలదారులకు భీక్ష (అన్న వితరణ) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కొంజర్ల వెంకటయ్య, విశ్రాంత ఉపాధ్యాయులు లోక లింగారెడ్డి,బిజెపి నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్, సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి,బెజ్జంకి రమేష్,మెండే మల్లేశం, దేవసాని కృష్ణమూర్తి, విష్ణుమూర్తి,మారుతి, సూర్యనారాయణ,హనుమాన్ మాలదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ తెరపై మెరిసిన హుజురాబాద్ కెరటం

**– సార్త్విక్ షార్ట్ ఫిలిం కు అమెరికాలో అవార్డులు**

**సూర్య, హుజురాబాద్**

అమెరికాలో అంతర్జాతీయ వెండితెరపై హుజురాబాద్ పట్టణ యువ కెరటం సార్త్విక్ బొల్లు దర్శకత్వ ప్రతిభతో రాణించారు. సార్త్విక్ తెరకెక్కించిన షార్ట్ ఫిలిం "ది రోడ్ నాట్ టేకెన్" అంతర్జాతీయ సినీ వేదికలపై విమర్శకుల ప్రశంసలు అందుకుంది. హుజురాబాద్ పట్టణానికి చెందిన బొల్లు రాజేందర్ – వరూధిని దంపతుల కుమారుడైన సార్త్విక్ బొల్లు ప్రాథమిక విద్యాభ్యాసం హుజురాబాద్ లోను, ఉన్నతవిద్య హన్మకొండలో, ఇంటర్, ఇంజనీరింగ్ హైదరాబాద్ లలో పూర్తి చేసారు. 2017 లో ఎమ్మెస్ అమెరికాలోని హూస్టన్ యూనివర్సిటీలో పూర్తి చేసారు. అనంతరం సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా ఉద్యోగ బాధ్యతలు చూసుకుంటూనే సినిమాల మీద మక్కువతో తక్కువ నిడివిగల చిత్రాలు తీసే ప్రయత్నం చేశారు. తన పిజీ పూర్తయిన తర్వాత సార్త్విక్ ఫిలిం ఇన్టిట్యూట్ లో కానీ, ఫిలిం స్కూల్ లో చేరి శిక్షణ తీసుకోవాలని భావించిన, ఉద్యోగ బాధ్యతల కారణంగా వీలు కాలేదు. తనకు విభిన్న భాషల, దేశాల సినిమాలు, డాక్యుమెంటరీలు చూడడంతో పాటు పాటు పేరొందిన రచయితల బుక్స్ చదివే అలవాటు ఉంది. అమెరికాలో ఎమ్మెస్ పూర్తి చేసిన తర్వాత తన సినిమా తీయాలనే అనే కలను, చిరకాల కోరికను నెరవేర్చుకునేందుకు సిద్దమయ్యాడు. ఇందుకు మొదటిమెట్టుగా తక్కువ నిడివి ఉన్న సినిమా తీసేందుకు సన్నద్దమయ్యాడు. ఇందుకుగానూ అమెరికాకు చెందిన కవి రాబర్ట్ ఫ్రాస్ట్ రాసిన "ది రోడ్ నాట్ టేకెన్" కవితలోని సారాంశాన్ని, దీంతో పాటు జర్మన్ నావెలిస్ట్ ఫ్రాంజ్ కాఫ్కా రాసిన "మెటమార్ఫోసిస్" నవలలోని విషాదభరితమైన స్టోరీ ఆధారంగా తానే ఒక కథ రాసుకుని షార్ట్ ఫిలిం గా తీసేందుకు సిద్ధమయ్యాడు. ఈ షార్ట్ ఫిలిం పేరు కూడా "ది రోడ్ నాట్ టేకెన్" ఇది 14 నిమిషాల నిడివి గల షార్ట్ ఫిలిం. సార్త్విక్ తానే దర్శకుడుగా, ఎడిటర్ గా దీన్ని తెరకెక్కించాడు. మానవ సంబంధాలు, మానసిక సంఘర్షణ, భావోద్వేగాలు ఇతివృత్తంగా షార్ట్ ఫిలిం తీశాడు. అమెరికాలో ప్రముఖ సంస్థ ఇండిమీమ్ సార్త్విక్ తీసిన ఈ షార్ట్ ఫిలిం కు "ఆర్డియన్స్ ఛాయిస్ అవార్డు" షార్ట్



ఫిలిం ను పలు దేశాల్లోని అవార్డులు అందజేసే ప్రముఖ సంస్థలకు పంపించగా వారి ప్రశంసలు అందుకుంది.

**– సినిమాలపై ఆసక్తితోనే.....**

సార్త్విక్ ఉద్యోగం చేస్తూనే తనకున్న ఫ్రీ టైం లో సార్త్విక్ షార్ట్ ఫిలింలపై దృష్టి పెట్టాడు. షార్ట్ ఫిలిం లో తనకు అందుబాటులో ఉన్న నటులను తీసుకుంటున్నాడు. ఇతర సాంకేతిక సహకారం కూడా తానే సమకూరుస్తున్నాడు. సాత్విక్ సతీమణి హుజురాబాద్ కు చెందిన ప్రత్యూష కూడా షార్ట్ ఫిలిం తీసేందుకు తన అభిరుచికి అనుగుణంగా పూర్తిగా సహకరించి ప్రోత్సహిస్తోంది. సార్త్విక్ తీసిన షార్ట్ ఫిలిం ను ప్రత్యూష ప్రమోట్ చేయడం గమనార్హం.

**– సినిమా తీయడమే లక్ష్యం**

**– సార్త్విక్ బొల్లు ...**

భవిష్యత్ లో పూర్తి నిడివిగల సందేశాత్మక చిత్రాలను తెరకెక్కించి ప్రేక్షకులకు మంచి సందేశాన్ని అందించి, సినిమాల ద్వారా మార్పు తీసుకురావాలన్నదే తన లక్ష్యమని యువ దర్శకుడు సార్త్విక్ బొల్లు చెప్తున్నారు. ఏదైనా మంచి విషయాన్ని సందేశం ద్వారా రాతపూర్వకంగా చెప్తే ఎవరు పట్టించుకోరని, అదే ఒక దృశ్యం రూపంలో పంపితే సులభంగా చాలా మందికి చేరి ఆలోచింపజేస్తుందని సార్త్విక్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన అమృత – ప్రణయ్ ల సంఘటన తనను ప్రభావితం చేసిందని, ఇతివృత్తాన్ని "జాతి" పేరుతో తాను ఒక సందేశాత్మక చిత్రాన్ని తెరకెక్కించాలని అనుకుంటున్నట్లు అభ్యుదయ భావాలు కలిగిన యువ దర్శకుడు సార్త్విక్ తెలిపారు. పూర్తి నిడివి సినిమాలు తీయాలంటే ఆర్థిక వనరులు సహకారం అవసరం ఉంటుందని అన్నారు. భవిష్యత్ లో మరిన్ని మంచి సందేశాత్మక షార్ట్ ఫిలింలు తీయాలని భావిస్తున్నట్లు సార్త్విక్ తెలిపారు.

**– యూఎస్ ఛానళ్లలో సార్త్విక్ ఇంటర్వ్యూలు.....**

యువ దర్శకుడు సార్త్విక్ బొల్లు తెరకెక్కించిన "ది రోడ్ నాట్ టెకెన్" పలు అవార్డులు అందుకున్న సందర్భంగా యూఎస్ లోని ప్రముఖ ఛానళ్లు అతని ఇంటర్వ్యూను ప్రసారం చేసాయి. అలాగే సోషల్ మీడియా ప్లాట్ ఫారాలైన యూ ట్యూబ్, పేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ లలో ప్రముఖ ఫిలిం అవార్డుల సంస్థలు సార్త్విక్ ఇంటర్వ్యూలను పోస్ట్ చేసాయి. తన ఇంటర్వ్యూలతో సార్త్విక్ అంతర్జాతీయ వేదికపై ఆకట్టుకుంటున్నాడు.

**– అభినందనల వెల్లువ....**

అమెరికాలో నివాసముంటున్న హుజురాబాద్ పట్టణానికి చెందిన యువకుడు సార్త్విక్ బొల్లు ప్రతిభను, అభిరుచిని, నైపుణ్యాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా సార్త్విక్ తల్లిదండ్రులు బొల్లు రాజేందర్, వరూధినిలను పలువురు అభినందిస్తున్నారు. తమ కుమారుని షార్ట్ ఫిలిం కు అమెరికాలో అవార్డులు రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసారు. సార్త్విక్ భవిష్యత్ లో మరిన్ని సందేశాత్మక చిత్రాలు తీసి పేరు తెచ్చుకోవాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.





# ధిక్కార స్వరం పై వేటు

**– తుమ్మేటికి షోకాజ్ నోటీస్**

**సూర్య జమ్మికుంట**

హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఒళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామి లను పార్టీ నుండి బహిష్కరించడంతోపాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తుమ్మేటి సమ్మి రెడ్డి కి షోకాజ్ నోటీస్ జారీ చేసినట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మన కొండూరు ఎమ్మెల్యే కొవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు పై ఉద్దేశపూర్వకంగా చేసిన విమర్శలు, కక్షపూరితంగా చేసిన అసందర్భ ఆరోపణలపై స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు అంతర్గతంగా చర్చించుకోవలసిన పార్టీ విషయాలను బహిరంగంగా పత్రికా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తించినందుకే పై ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు అలాగే వీరిలో కొంతమంది పలుమార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర పార్టీలోకి వలస వెళ్లడం తిరిగి రావడం బిజెపి, బి.ఆర్.ఎస్ పార్టీలకు ఆ పార్టీలకు చెందిన వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వంపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ తీవ్రంగా పరిగణించింది. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వీరిపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి చెన్నారెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతోపాటు వారి ఆదేశానుసారం ఈ విధమైన చర్యలకు ఇక ముందు ఎవరూ సాహసించకుండా చేపట్టే కార్యాచరణలో భాగంగా పైన తెలుపబడిన నాయకులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయికుడుందని తనకు తానే ప్రచారం చేసుకుంటున్న జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి వ్యవహరించిన తీరును పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు ఆయనకు కాంగ్రెస్ పార్టీ పక్షాన షోకాజ్ నోటీసు అందజేస్తూ ఈ నోటీసు అందిన నాటి నుండి వారం రోజుల లోపల వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఆదేశించినట్లు తెలిపారు.

## అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్‌కు గణ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

గోదావరిఖని లేబర్ ఆఫీసుకు ఇన్చార్జిగా వచ్చిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఎండి. రఫీ ని భవన నిర్మాణ కార్మికుల సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. కార్మికులకు లేబర్ కార్డు విషయంలో గాని, క్లెయిమ్స్ విషయంలో గానీ ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామన్నారని స్వామి తెలిపారు. వారి వెంట సీనియర్ నాయకులు వెంగళ రాములు ఉన్నారు.

## విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదును తీసుకోవాలి

**– వ్యవసాయ విస్తరణ అధికారి గోపీచంద్..**

**సూర్య గంగాధర/బోయినపల్లి**

గంగాధర మండలం ఉప్పరమల్యాల గ్రామంలో విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల పై రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ విస్తరణ అధికారి వి గోపిచంద్. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన అధికృత డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు కొనుగోళ్లు చేయాలని, రైతులు విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, విత్తన ప్యాకెట్ బిల్లును పంట కాలం పూర్తయ్యే వరకు భద్రంగా దాచుకోవాలని, లూస్ గా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయరాదని రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం అల్గునూరు వద్ద జాతీయ రహదారిపై అతి వేగంగా కారు నడపడంతో అదు పు తప్పి బోల్తపడడంతో అందులో ప్రయాణిస్తున్న కరీంన గర్ మండలం నగునూర్ గ్రామానికి చెందిన ఉదేర్ల రామనర్సు(55) దుర్మరణం పాల య్యారు. కారు అతి వేగంగా నడిపి మృతికి కారణ మైన డ్రైవర్ హరీష్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని మృతిని కుమారుడు చేసిన ఫిర్యాదు మేరకు ఎల్ఎండి ఎస్ఐ చేరాలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఉరి వేసుకుని హాస్టల్ వార్డెన్ ఆత్మహత్య

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని హనుమాన్ వాడకు చెందిన అల్లే మల్లేశం ( 49) తన ఇంట్లో శనివారం తెల్లవారుజామున ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు జగిత్యాల ఎస్సీ హాస్టల్ లో వార్డెన్ గా పనిచేస్తున్నాడు. గత 18 సంవత్సరాల క్రితం మృతునికి లహరి తో వివాహం కాగా అతని భార్యతో గత కొన్ని రోజులుగా గొడవలు జరుగుతున్నాయి. ఆ గొడవల కారణంగా అతని భార్య లహరి తన పుట్టింటికి వెళ్ళిపోయింది. అప్పటినుండి మల్లేశం ఒంటరిగా తన తల్లిదండ్రులతో ఉంటున్నాడు. ఎన్నిసార్లు బతిమిలాడిన గాని తన భార్య కాపురానికి రాలేదని మనస్థాపం చెంది, జీవితంపై విరక్తి తో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు మృతుని తండ్రి రాజం ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## ఆపరేషన్ ఖగార్‌ను వెంటనే నిలిపివేయాలి

**సూర్య, హుజురాబాద్**



పీడిత ప్రజలకు చెందిన సహజ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు మోడీ, అమిత్ షా ల నాయకత్వంలోని ప్రభుత్వం ఆపరేషన్ ఖగార్ పేరిట ఆదివాసీ ప్రజలపై కొనసాగిస్తున్న యుద్ధాన్ని తక్షణం నిలిపివేయాలని హుజురాబాద్ ప్రజాస్వామిక వాదులు డిమాండ్ చేశారు. శనివారం హుజురాబాద్ పట్టణంలో భారత్ బచావో నాయకులు భీమోజు సదానందం, పొడిశెట్టి వెంకటరాజం, ఎమ్ఎమ్ఎఫ్ నాయకులు వేల్పుల రత్నం, మొగిల య్య, జనసాహితి సాహిత్య సంస్థ కన్వీనర్ ఆవునూరి సమ్మయ్య, డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్, మార్త రవీందర్ లు మాట్లాడుతూ ఆపరేషన్ ఖగార్ పేరిట భారత సైన్యం ఆదివాసీ ప్రజల పైన, మావోయిస్టు పార్టీ కార్యకర్తల పైన అమానవీయంగా దాడులు జరువుతూ ఎన్ కౌంటర్ల పేరుతో అమాయక ఆదివాసీ ప్రజలను హత్యాకాండకు గురిచేస్తున్నారని అన్నారు.

## గాలివాన బీభత్సవం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల వ్యాప్తంగా గాలివాన శనివా రం బీభత్సం సృష్టించింది. మండలంలోని పలు గ్రా మాల్లో ఇంటి రేకులు లేచిపోవడంతో పాటు చెట్లు విరిగిపడి భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. మండలం లోని ధర్మారం గ్రామంలో మూడికె రాములు ఇంటిపై భారీ వృక్షం పడి ఆస్తి నష్టం వాటిల్లింది. బావుసాయి పేట గ్రామంలో మూడు విద్యుత్ ట్రాన్స్ఫా ర్మర్లు, కరెంటు స్తంభాలు, చెట్లు విరిగిపోయి పలువురి ఇంటి రేకులు లేచిపో యాయి. దీంతో మండలంలోని బావుసాయిపేట, ధర్మారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారమయ్యాయి. పలు గ్రామాల్లోని కోళ్ల ఫారం రేకుల షెడ్లు, ఇంటి పైకప్పులు లేచిపోయి భారీ నష్టం జరిగింది. కోనరావుపేటలోని వైన్ షాప్ రేకులు కూలి నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం గడ్కోలు గ్రామానికి చెందిన కస్తూరి సుమన్ అనే వ్యక్తి తలకు తీవ్ర గాయాలయ్యాయి. మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ సుమన్‌ను ఎస్సై ఆంజనేయులు తన వాహనంలో సిరిసిల్ల హాస్పటల్ కు తరలించి మానవత్వాన్ని చాటుకున్నాడు. మర్తనపేట శివారులో ని ఓ రైస్ మిల్లు రేకులు ధ్వంసమయ్యాయి. ప్రభుత్వం స్పందించి గాలివాన భీభత్సనికి నష్టపోయిన బాధితులకు పరిహారం అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.



శ్రీకృతి దినపత్రిక సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 26 మే 2024

7


# ఫీజు నియత్రణ చట్టాన్ని ప్రవేశపెట్టాలి

**సూర్య, సిరిసిల్ల టౌన్**



బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అధ్వర్యంలో తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ విద్య సంస్థలు విద్యను వ్యాపారం చేస్తూ ఫీజుల పేరుతో లక్షలాది రూపాయలు దోచుకుంటున్నారని దీని పైన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్య సంస్థల పై చర్యలు తీసుకొవాలని ఎన్నికల్లో విద్యార్థులకు ఇచ్చిన హామిలను ఈవిద్య సంవత్సరం ప్రారంభం కాగానే అమలయ్యేలా ఫీజుల నియంత్రణ చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం బలోపేతానికి ప్రభుత్వ పాఠశాలలు ,కళాశాలలను,సంక్షేమ గురుకుల హాస్టల్ యూనివర్సిటీలలో మౌలిక వసతులు కల్పించి విద్య ప్రమాణాలు పెరిగేలా కృషి చేయాలని ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,విద్యార్థుల సంక్షేమానికి, విద్యార్థులకు ప్రభుత్వ విద్యను మరింత అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఫీజుల పేరుతో విద్య సంస్థలు చేస్తున్న దోపిడీనీ అరికట్టి కఠిన చర్యలు తీసుకోవాలని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం తరుపున డిమాండు చేస్తున్నామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, ఎండి రియాన్,కొడం నరేష్,కొడం వెంకటేష్, సామల శ్రీకాంత్,రాపెల్లి భాను,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్స్ రుసుము తగ్గించాలని డీపీఓకు వినితి

**సూర్య రుద్రంగి**



రుద్రంగిలో ట్రేడ్ లైసెన్స్ రుసుము తగ్గించాలని రుద్రంగిలోని దుకాణ దారులు శనివారం డీపీఓ వీర బుచ్చయ్యకు వినికి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా డీపీఓ వీర బుచ్చయ్య వారితో సమావేశం నిర్వహించి ప్రతి దుకాణదారుడు తప్పని సరిగా ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. దుకాణదారులుతమ వ్యాపారాల క్యాటగిరీలకు అనుగునంగా రుసు ము చెల్లించే విధంగా ప్రణాళిక చేయాలని కార్యదర్శికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్,కార్యదర్శి రాందాస్, దుకాణదారులు ఉన్నారు.

## కంపెనీ ఉద్యోగుల అధ్వర్యంలో ఘనంగా బీరం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**– యువతకు దిక్సూచిగా బీరం సుధాకర్ రెడ్డి**

**సూర్య, వేములవాడ టౌన్**



దుబాయ్ లోని ప్రముఖ కంపెనీ "క్యూరెస్సి హెల్త్ కేర్" ఎల్.ఎల్.సీ. అధినేత,ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపా రి బీరం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కంపెనీ ఉద్యోగుల అధ్వ ర్యంలో కంపెనీ కార్యాలయంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంచి,ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం సుధాకర్ రెడ్డి ని ఘనంగా పుష్పగుచ్చం అందజేసి,ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కంపెనీ ఉద్యోగులు మాట్లాడుతూ కష్టం,కన్నీళ్ళ విలువ తెలిసిన సుధాకర్ రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ అనతికాలంలోనే అనంత ఖ్యాతిని గడించారని, దుబాయ్ రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నారని, తన కంపెనీలో ఎందరో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తూ వారికి కొండంత అండగా నిలుస్తున్నారని,దీంతో పాటుగా దుబాయిలో కష్టాల్లో ఉండే ఎందరో గల్ఫ్ కార్మికులకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ తన మానవత్వాన్ని చాటుకుంటున్నారని కొనియాడారు.అనంతరం తన జన్మదినం పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించిన కంపెనీ ఉద్యోగులకు సుధాకర్ రెడ్డి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేసి, పట్టుదలతో కృషి చేస్తే మనం అనుకున్నది సాధించవచ్చని, తనను నమ్ముకున్న ప్రతి ఒక్కరూ జీవితంలో గొప్పగా రాణించి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి రాధారపు సత్యం,సమన్ జైది,ప్రసన్ చైత్రి,రిటనౌగ్,సారా ఖాన్,గాయత్రి విజీ,మనీషా ఖాన్,శెల్లాకుమ్,భాస్కర్ అరైజ్ ,దీక్షా తాప,క్రిష్టెన్ జాయ్,కేథరిన్ అక్కినో,రాజేంద్ర పోగుల,మొహమ్మద్ షహజాద్,నాగరాజు,ఫైజా ఫిరోజ్,సంతోష్ ఔట్ల,దుర్గాప్రసాద్,డాక్టర్ నూరుల్,సిద్ది ఖాన్,గోపీనాథ్, సభ ఆయాజ్,శేఖ్ హిజాజి,సందీప్,సంజీవ్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## పంచాయతీ వనరులను వినియోగించుకునేల చూడాలి

**– డీపీఓ వీర బుచ్చయ్య**

**సూర్య రుద్రంగి**



పంచాయతీ వనరులను గ్రామ ప్రజలు వినియోగించుకునేల చూడాలని డీపీఓ వీర బుచ్చయ్య అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని నర్సరీ, డంపింగ్ యార్డు, స్మశాన వాటిక, కంపోస్టుషెడ్, పల్లె పకృతివనం, క్రీడా ప్రాంగణాలను డీపీఓ వీర బుచ్చయ్య శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ, పల్లె పకృతివనంలో మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని కార్యదర్శికి సూచించారు. డంపింగ్ యార్డులో తడి, పోడి చెత్తను వేరు చేసికంపోస్టు ఎరువు తయారు చేసుకోవాలన్నారు. స్మశాన వాటిక, క్రీడా ప్రాంగణాలను వినియోగించుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్, కార్యదర్శి రాందాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శభాష్ కానిస్టేబుల్ శ్రీనివాస్..

**-సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన ఏ. ఆర్ కానిస్టేబుల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**





గుండె పోటుతో కుప్పకూలిన మహిళలకు సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడి అందరి చేత శభాష్ అనిపించుకు న్నాడు తంగళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న శ్రీనివాస్. సకాలంలో స్పందించి సిపిఆర్ ద్వారా మహిళా ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు. వివరాల్లోకి వెళితే శుక్రవారంసాయంత్రం సిరిసిల్ల పట్టణం గాంధీ నగర్ కు చెందిన చిలగాని అనూహ్య అనే మహిళ తండ్రి శంకర్ అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి మరణ వార్త విన్న అనూహ్య ఒక్కసారిగా షాక్ కు గురై గుండె నొప్పితో కుప్పకూలిపోయింది. అది గమనించిన కుటుంబ సభ్యులు కేకలు వేయడంతో ఆ ప్రాంతంలోనే ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించారు.ఆమెకు గుండెపోటు వచ్చినట్టు గుర్తించి వెంటనే సీపీఆర్ చేశారు. అనంతరం సమీపంలోని ఆస్పత్రికి తన సొంత వాహనంలో తరలించారు. కానిస్టేబుల్ చాకచక్యంతో మహిళ ప్రాణాలతో బయట పడి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.సీపీఆర్ చేసి మహిళ ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

## జిల్లా వైద్యాదికారి పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా డిఎం అండ్ హెచ్ వో పుప్పాల శ్రీధర్ పై జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్ లో శనివారం ఎస్సి ఎస్టీ కేసు నమోదు అయ్యింది. ఈ నెల 24 న డి ఎం అండ్ హెచ్ వో ఆఫీస్ లో పనిచేస్తున్న పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం పెద్దాపూర్ కు చెందిన కొప్పుల రాజ్ కుమార్ (49) గుండెపోటుతో మృతి చెందాడు. అతని మరణానికి డి ఎం అండ్ హెచ్ వో పుప్పాల శ్రీధర్ కారణమని రాజకుమార్ కు మూడు రోజుల నుండి ఇంటికి వెళ్లనివ్వకుండా, విశ్రాంతి లేకుండా డ్యూటీలు వేస్తూ కులం పేరుతో దూషిస్తూ వేధించినాడని రాజ్ కుమార్ అక్క గోసుకుల యశోద ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం విదేశీ పర్యటన ముగించుకొని నేరుగా సీఎం రేవంత్ రెడ్డి ని వారి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి, దుబాయిలో కార్మికుల సమస్యలు,పలుఅభివృద్ధిపనులపై కాసేపు ముచ్చటించారు.

## మృతుని కుటుంబానికి "98" ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ నగదు,బియ్యం అందజేత

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలోని బాల్ నగర్ కు చెందిన దురిశేటి కొండయ్య ఇటీవల దుబాయి లో మరణించగా శనివారంపట్టణానికి చెందిన "98" ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మృతిని భార్యకు నగదు రూ. 10 వేలు,25 కిలోల రైస్ బ్యాగ్ ను అందజేయడం జరిగిందని ట్రస్టు ట్రస్ట్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా "98"ట్రస్టు సభ్యులకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గంప నరేష్ సాయి, బాయి సుమన్ శర్మ,స్థానిక కౌన్సిలర్ తిరుమల్ రెడ్డి,సుమంత్ రెడ్డి – కవిత రెడ్డి, గారు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి పరామర్శ

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని బాలానగర్ మాజీ ఎం పీటీసీ తుమ్మ లూర్దు రెడ్డి మాతృ మూర్తి "తుమ్మ అన్నమ్మ" ఇటీవల మరణించగా, శనివారం వారి కు టుంబ సభ్యులను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట రాయపు రెడ్డి, బాలస్వామి రెడ్డి,భరత్ రెడ్డి, గుడిసె దేవరాజు,విజయ్ యాదవ్,అజీమోద్దిన్ ఉన్నారు.

## సిరిసిల్లలో ఈదురు గాలుల బీభత్సం

**సూర్య రాజన్న సిరిసిల్ల**



సిరిసిల్ల పట్టణంలో శనివారం సాయంత్రం వచ్చిన ఈదురు గాలులు బీభత్సం సృష్టిం చాయి. పట్టణంలోని బస్ డిపో వెనుక ఉన్న భారీ వృక్షం ఈదురు గాలులకు పక్కనే ఉన్న బిల్డింగ్ పై పడిపోయింది. చెట్టు నేలకూరడంతో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. అదృష్టవశాత్తు సరఫరా నిలిపివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పట్టణంలోని పెద్ద బోనాల లో కూడా గాలివానకు విద్యుత్ స్తంభం విరిగి పడింది. ఈదురు గాలుల దృష్ట్యా విద్యుత్ సంస్థ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపి వేయడంతో ప్రమాదం తప్పింది. అధికారులు వెంటనే స్పందించి వైర్లను సరి చేయడం ద్వారా విద్యుత్తుని పునరుద్ధరించేందుకు శ్రమిస్తున్నారు. సుమారు అరగంటసేపు వేసిన ఈదురు గాలులతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు వాళ్ళచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి.

## ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

**–డాక్టర్ కొత్త కృష్ణవేణి–శ్రీనివాస్ దంపతుల పెళ్ళిరోజు**

**– శుభాకాంక్షలు తెలియజేసిన వికలాంగుడు : ఓదెల నరేష్**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో శనివారం కరీంనగర్ జిల్లా, గంగాధర మండలంలోని గర్షకుర్తి గ్రామానికి చెందిన వికలాంగుడు హైదరాబాద్ లోని ప్రముఖ సామాజికవేత్త,గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు సంఘం మహిళా అధ్యక్షురాలు డాక్టర్ కొత్త కృష్ణవేణి–శ్రీనివాస్ దంపతుల పెళ్లిరోజు వేడుకలను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి,సదరు దంపతుల పేర అర్చన చేయించి, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, ఇలాంటి పెళ్ళిరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించినట్లు తెలిపారు.అనంతరం వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు అరటిపండ్ల పంపిణీ చేసి, కొత్త కృష్ణవేణి–శ్రీనివాస్ దంపతులపై నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ అభిమానాన్ని చాటుకున్నాడు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికి సర్కారు ప్రత్యేక కృషి

## - అందుకే యూనిఫామ్స్ కుట్టే బాధ్యత అప్పగించింది - యూనిఫామ్స్ కుట్టు కేంద్రాల పరిశీలన

## - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళల ఆర్థిక అభివృద్ధికి సర్కారు ప్రత్యేకంగా కృషి చేస్తున్నదని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ఇందుకోసమే మహిళా సంఘాలకు యూనిఫామ్స్ కుట్టే బాధ్యతను ప్రభుత్వం అప్పగించి ందని తెలిపారు. శనివారం కరీంనగర్ లోని భాగ్యనగర్, సరస్వతి నగర్ లో మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్న కుట్టు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్ యూనిఫామ్స్ కుట్టే ప్రక్రియను పరిశీలించారు. యూనిఫామ్స్ తయారీపై నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. దారం కట్ కాకుండా డబుల్ స్టిచ్చింగ్ చేసి, ఏడాది పాటు ఉండేలా యూనిఫామ్స్ తయారు చేయాలని పేర్కొన్నారు. ప్రత్యేక శ్రద్ధతో డ్రెస్సులను కుట్టాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్కూల్ పిల్లలకు అవసరమయ్యే జ్యూట్ బ్యాగులను తయారు చేయాలని సూచించారు. ఇందుకు తయారు చేసే విధానంపై స్వయంగా కలెక్టర్ నిర్వాహకులకు వివరించారు. జ్యూట్ బ్యాగులు పిల్లలు కొనుగోలు చేసేలా ఏర్పాట్లు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ యూనిఫామ్స్ త్వరగా తయారుచేసి సిద్ధంగా ఉంచాలని సూచించారు. పాఠశాలలు ప్రారంభం లోపు విద్యార్థులకు యూనిఫామ్స్ అందించే ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అత్యుత్తమైన విద్య అందిం చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందు లో భాగంగానే పాఠశాలల్లో మరమ్మతు పనులు చేపట్టామని చెప్పారు. విద్యార్థులు కొత్త వాతావరణంలో అడుగుపెట్టేలా పాఠశా లలను రూపు దిద్దుతున్నామని పేర్కొన్నారు పాఠశాలలు ప్రారంభం రాగానే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్స్ అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మెప్మా పీడీ స్వరూపారాణి, డీఎంసీ శ్రీవాణి, టీఎంసీ అనిత, సీఓలు, మహిళలు పాల్గొన్నారు.





# ధాన్యం సేకరణలో అలసత్వాన్ని సహించం

## - జిల్లా అదనపు కలెక్టర్ జీ.వి.శ్యాం ప్రసాద్ లాల్

**సూర్య జూలపల్లి**

రైతుల నుంచి ధాన్యం సేకరణలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జిల్లా అదనపు కలెక్టర్ జివి శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసున్నారు.ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తున్న సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ పనిచేసే కొంతమంది సిబ్బంది ఇష్టా రాజ్యంగా ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారని,పైరవీకారులకు పెద్ద పీటవేస్తూ సామాన్య రైతులను పట్టించుకోవడంలేదని రైతులు ఫిర్యాదు చేశారు. జిల్లాలో ఎక్కడలేని సమస్యలు జూలపల్లి లోనే ఎందుకు వస్తాయని సెంటర్ నిర్వాహకులు పిఎసిఎస్ సీఈఓ సురేష్ పై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యం రాశులను తేమశాతం వచ్చిన వెంటనే తూకం వేసి నిల్వచేసి రైతులకు వెంటనే ట్రక్ షీట్ ఇవ్వాలని తూకం అయిన తర్వాత నిల్వచేసిన బస్తాలతో రైతులకు సంబంధం లేదని వాటి బాధ్యత నిర్వాహకులదేనని రైతులతో అన్నారు.కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని సీఈఓ ను హెచ్చరించారు.మహిళా హమలీలు మార్కెట్ యార్డులో మూత్రశాలలు మరుగుదొడ్లు నిర్మించాలని కోరారు.ఆయన వెంట మండల తహసిల్దార్ బషీరుద్దీన్ తదితరులు ఉన్నారు.



# ముస్లింలకు ఓ బి సి సర్టిఫికెట్ల రద్దు కోర్టు తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేసినబిజెపి ఓబీసీ నేతలు..

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం కులాలకు జారీచేసిన ఓబీసీల ధ్రువీకరణ పత్రాలను కోర్టు రద్దు చేయడం హర్షనీయమని, మమత బెనర్జీ ప్రభుత్వానికి కోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిదని భారతీయ జనతా పార్టీ ఓబీసీ నేతలు అన్నారు. పశ్చిమబెంగాల్లో ముస్లింలకు జారీచేసిన ఓబిసి సర్టిఫికెట్లను కలకత్తా కోర్టు రద్దు చేసి తీర్పును వెలువరించిన నేపథ్యంలో శనివారం బిజెపి ఓబీసీ మోర్చా నాయకుల ఆధ్వర్యంలో కరీంనగర్ లోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా బిజెపి ఓబీసీ నేతలు మాట్లాడుతూ 2010 సంవత్సరం లో పశ్చిమ బెంగాల్ లోని మమతా బెనర్జీ ప్రభుత్వం ముస్లింలకు ఓబీసీ సర్టిఫికెట్లు జారీ చేసిందని, దీంతో లక్షలాదిమంది ఓబీసీలకు తమకు అందాల్సిన ప్రయోజనాలు కోల్పోవాల్సి వస్తుందని, నిజమైన ఓబీసీలు కలకత్తా హైకోర్టును ఆశ్రయించారని తెలిపారు. ఈ విషయంపై అనేక రోజులపాటు ప్రత్యేకంగా విచారణ చేపట్టిన కలకత్తా హైకోర్టు 2010 నుండి పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం జారీ చేసిన ఓబిసి సర్టిఫికెట్లన్నీ క్యాన్సల్ చేసిందన్నారు. 2010 నుండి ముస్లింలకు జారీ చేసిన ఓబీసీ సర్టిఫికెట్లను మొత్తాన్ని రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు సంచల తీర్పు ఇచ్చిందని, ఇది మమతా బెనర్జీ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదన్నారు. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ప్రభుత్వం ఓబీసీలపై ఉక్కు పాదం మోపుతూ, అనేక రకాల ఇబ్బందులకు గురిచేసిందని , పైగా ముస్లింలకు ఓబిసి ధ్రువపత్రాలు అందించి అసలైన ఓబీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. నేడు కోల్ కత్తా హైకోర్టు తీర్పుతో ఓబీసీలకు సరైన న్యాయం జరిగిందని, దేశంలో మమతా మెనర్జీ లా వ్యవహరించే ప్రభుత్వాలకు ఇది గుణపాఠం లాంటిదన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి భోగ విజయభాస్కర్ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అడిచెర్ల రాజు, జెల్లోజి చిట్టిబాబు, ఏన్నం ప్రకాష్,అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, గుంజేటి శివకుమార్ ,పుప్పాల రఘు, ఎడమ సత్యనారాయణ, గర్దాస్ సతీష్ , సుధాకర్ పటేల్ ,వేణుగోపాల చారి,వోడ్నాల కోటేశ్వర్ ,పొన్నల రాము,బత్తిని మహేష్ గౌడ్, పసుల అభిలాష్ , రవీందర్ ,పర్వతం మల్లేశం ,సంపత్ ,ప్రవీణ్ ఓబీసీ మోర్చా జిల్లా మండల జోన్ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఓబిసి కమిటీ సభ్యులు , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఈత వనం దగ్ధం..

## - 5 ఎకరాల్లో కాలి బూడిద అయిన 2500 చెట్లు..

**సూర్య ఇబ్రహీంపట్నం**

ఈతవనం దగ్ధమైన ఘటన ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. ఈత కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో గీత కార్మికులు తమ సొంత భూమి ఐదు ఎకరాల్లో ఈత చెట్లను పెంచుతున్నారు. శనివారం ప్రమాదవశత్తు సుమారు 2500 చెట్లు పూర్తిగా ఖాళీ బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే చెట్లు పూర్తిగా కాలిపోయినట్లు గీత కార్మిక సంఘం నాయకులు సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈత చెట్ల నుండి వచ్చే కల్లు అమ్ముతూ చాలామంది గౌడ కులస్తులు తమ జీవనం సాగిస్తున్నారు. ఇప్పుడు వారంతా రోడ్డున పడే అవకాశం ఉందని ప్రభుత్వం బాధ్యత గౌడ కార్మికులను ఆదుకోవాలని గౌడ కులస్తులు కోరుతున్నారు..



# స్వామివారి పట్టు వస్త్రాల నేత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న సన్నిధిలో ఈనెల 30 నుండి 1 వరకు జరగనున్న హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాల సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పట్టు వస్త్రాలను సికింద్రాబాద్ పద్మశాలి చేనేత కార్మికులు తయారు చేయడానికి శనివారం కొండగట్టుకు చేరుకున్నారు ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మగ్గం పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులను ప్రోత్సహించడానికి ప్రత్యేక పథకాలను రూపొంది స్తుందన్నారు. పట్టు వస్త్రాలను మగ్గం మీద నేస్తున్న 10మంది నేత కార్మికులను అభినందించారు. అనంతరం కార్మికులు మాట్లాడుతూ స్వామి వారికి మగ్గం పై నేసిన పట్టు వస్త్రాలను సమర్పించడానికి కొండగట్టు కు వచ్చినట్లు తెలిపారు రెండు రోజులలో జయంతి సందర్భంగా ప్రత్యేక వస్త్రాలను తయారు చేసి అందజేస్తామని తెలిపారు

# బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జ్యోతినగర్ శ్రీ మహాలక్ష్మి గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ 4వ బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందెం మాధవి మహేష్, ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లు,గోపాల్ రావు,భూపతి, మురళి,వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

